హర్ ఘర్ తిరంగా ర్యాలీ

కులకచర్ల, పరిగి ఆగస్టు 14: హర్ ఘర్ తిరంగా ర్యాలీలో భాగంగా బుధవారం పరిగి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. జాతీయ పతాకాలను చేతిలోకి పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈ శ్వరప్ప, బీజేపీ నేత మాధవ రెడ్డి, బీజేపీ జిల్లా, మండల, పరిగి పట్టణ, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా కృషి చేయాలి

సేవాలాల్ సేనా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సంఘం సభ్యులు

కులకచర్ల, ఆగస్టు 14: ఈ నెల 18న సేవాలాల్ సేన కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ సేన నాయకులు తెలిపారు. బుధవారం పరిగిలో సేవాలాల్ సేన కన్వీనర్ జాటోవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షులు, తాలూకా అధ్యక్షులు, మండల అధ్యక్షులను నియమించాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో రాజ్యా ధికారం సాధించడం లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ నూతన కార్యవర్గం ఏర్పాటు కోసం ఈ నెల 18 న ఆదివారం పరిగిలోని తిరుమల వెంచర్ సంత్ నిరంకార్ భవన్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ సమావేశంలో సేవాలాల్ సేన ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు హరినాథ్‌నాయక్, రాజునాయక్, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవి నాయక్, వైస్ ఎంపీపీ మాజీ మాజీ సర్పంచ్ రవి నాయక్, ఎంపీటీసీలు, వికారాబాద్ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు రాజు నాయక్, గోపాల్ నాయక్, చందర్ నాయక్, గోపాల్ నాయక్, సురేశ్ నాయక్, నెహ్రూ నాయక్, వివిధ మండలాల సేవాలాల్ సేన సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

తాండూర్ రూరల్, ఆగస్టు 14: తాండూరు మండలం చింతామణి పట్టణం పాఠశాలలో బుధ వారం విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులు పంపిణీ చేశారు. మాన్విత వర్షిని పుట్టినరోజుని పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం ఐనెల్లి శ్రీనివాస్ విద్యార్థులకు టై,బెల్టులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఐడీ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండిమల్ల బసవేశ్వర్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఏపీసీ చైర్మన్ లలిత, తదితరులు ఉన్నారు

పండ్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం

పెద్దేముల్ ఆగస్టు 14: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో పండ్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధమైంది.

మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఎంపీడీవో, విద్యా వనరుల కేంద్రం, విద్యుత్ సబ్ స్టేషన్, పశు వైద్యశాల, సొసైటీ, ఈజీఎస్, మండల మహిళా సమాఖ్య, బీసీ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, వివేకానంద విగ్రహాల వద్ద, స్థానిక గ్రామ పంచాయతీ, అంగన్వాడీ కేంద్రాల వద్ద, అన్ని గ్రామ పంచాయతీలపై గురువారం ఉదయం 78వ స్వాతంత్ర్య వేడు కలలో భాగంగా మువ్వన్నెల జెండా రెప రెపలాడనుంది.

ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు.

నిరంతరంగా పారిశుధ్య పనులు చేపట్టాలి

పెద్దేముల్, ఆగస్టు 14 :గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, వన నర్సరీ, క్రీడా ప్రాంగణాలను, కంపోస్ట్‌షెడ్డులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పెద్దేముల్ మండల పంచాయతీ అధికారి రతన్ సింగ్ సూచించారు. బుధవారం మండల పరిధి లోని గొట్లపల్లి హన్మాపూర్ ఆత్కూరు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, క్రీడా ప్రాంగణాలు, వన నర్సరీలను ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజు గ్రామపంచా యతీ లలో తప్పకుండా నిరంతరంగా పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. విధుల పట్ల పంచాయతీ కార్యదర్శులు ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయ తీల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

హన్మాపూర్ గ్రామంలో కంపోషెడ్డు ను పరిశీలిస్తున్న మండల పంచాయతీ అధికారి రతన్ సింగ్

బంట్వారం ఎస్సైగా మహిపాల్‌రెడ్డి బాధ్యతలు

బంట్వారం, ఆగస్టు 14: బంట్వారం నూతన ఎస్సైగా మహిపాల్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టా రు. ఈయన ఇంత కుముందు సంగారెడ్డి జిల్లా లో పనిచేశారు. అయితే గతంలో ఈయన ఇక్కడ పనిచేసి పదోన్నతిపై వెళ్లారు. ప్రస్తు తం ఎస్ఐగా ఇక్కడికి వచ్చారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడు తానని పేర్కొన్నారు ప్రజలకు మంచి సేవ లు అందిస్తానని ఆయన చెప్పారు.

కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

కులకచర్ల, ఆగస్టు 14: మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన గురుకుల కళా శాలలో ప్రథమ సంవత్సరం లో ప్రవేశానికి అర్హత ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసు కోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం తెలిపారు. గిరిజన సంక్షేమ గురుకుల కళా శాల ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 2004-25 సంవత్సరానికిగాను భర్తీ కాకుండా మిగిలిపోయిన సీట్లను తక్షణమే భర్తీ చేయుటకు ఇతర కులాల నుంచి అర్హత గల విద్యార్థులు ఈ నెల 17నుంచి 19 వరకు నేరుగా కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 80088 50704 ను సంప్రదించాలని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో11, బైపీసీ లో 22 సీట్లు ఉన్నాయని తెలిపారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

బొంరాస్పేట, ఆగస్టు 14 : మండలంలోని లింగంపల్లి, ఎర్రుమల్ల, దుప్పెర్ల పాఠ శాలల్లో విద్యార్థులకు రెండవ జత యూని ఫామ్ ఆయా పాఠశాలల హెచ్ఎంలు శ్రీహరి, వెంకటరెడ్డి బుధవారం విద్యా ర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా ర్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువు కోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యు లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో దాడులకు నిరసనగా ర్యాలీలు

ధారూరు, ఆగస్టు 14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడు లను నిరసిస్తూ ధారూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకుభారీ ర్యాలీ నిర్వహించారు. హిందూ సంఘాల నాయ కులు, యువకులు తదితరులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. హిందూ సమాజం ఐకమత్యంగా ఉండి దాడులకు వ్యతిరేకంగా పోరా డాలని పిలుపునిచ్చారు.

మర్పల్లి : బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిర సిస్తూ బుధవారం స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఉదయం నుంచి వ్యాపారులు దుకాణాలు మూసి వేశారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని బసవేశ్వర విగ్రహం వద్ద నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

రైతులకు అందుబాటులో యూరియా

ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ స్వరూప, ఏవో జ్యోతి

వికారాబాద్, ఆగస్టు 14: పట్టా పాస్ బుక్కుల ఆధా రంగా రైతులకు యూరియాను అందించనున్నట్లు ఏడీఏ స్వరూప తెలిపారు. బుధవా రం వికారాబాద్ పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫర్టి లైజర్ దుకాణ దారులు రైతులకు అందించాల్సిన యూరియాను పట్టా పాసు బుక్కుల ఆధారంగా వారికి అందజేయాలని ఆదేశించారు. రైతులకు సరి పడు యురియా అందుబాటులో ఉందన్నారు. ఏ సీజన్ కు ఎంత యూరి యా కావాలో అంతే రైతులు తీసుకోవాలని సూచించారు. యూరి యాను ఎక్కు వగా తీసుకొని నిల్వ చేసుకోకూడదని వివరించారు. యూరియాను నిల్వ చేసుకుంటే కృత్రిమ కొరత ఏర్పడి రైతులకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఇలాంటివి జరగకుండా పట్టా పాస్ బుక్‌ల ఆధారంగా రైతులకు అవ సరం మేరకు యూరియాను అందజే యాలన్నారు. కార్యక్రమంలో ఆమెతో పాటు వికారాబాద్ వ్యవసాయ అధికారి జ్యోతి ఉన్నారు.



బషీరాబాద్, ఆగస్టు 14 : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో, మండల పరిధిలోని కొర్విచేడ్ గని గ్రామంలో ప్రజా ప్రతినిధులు అధికారులు నీటి ఎద్దడిని తీర్చారు. బుధవారం బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక నాయకులు వెంకటేశ్ మహారాజ్, రోహిత్ కొర్విచేడ్ గని గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాలి యాదయ్య బోరుబావులను ప్రారంభించారు.

మీసేవా కేంద్రాలలో ప్రభుత్వ సేవలు

బొంరాస్పేట, ఆగస్టు 14 : మీసేవ కేంద్రా లలో ప్రభుత్వం అందించే పలు రకాల సేవలు పొందవచ్చని దుద్యాల తహసీల్దార్ దానయ్య అన్నారు. బుధవారం దుద్యా లలో నూతన మీసేవ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ మీసేవ నిర్వాకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజల నుంచి చార్జీలు వసూలు చేసి సేవలు అందించాలని కోరా రు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాజా, మాజీ ఎంపీటీసీ ఎల్లప్ప పాల్గొన్నారు.

టెన్త్ పాసైన విద్యార్థులకు నేడు సన్మానం

ధారూరు, ఆగస్టు 14: పదవ తరగతి ఫలి తాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు మాజీ జడ్పీటీసీ కె.సుజాత తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్వాతం త్ర దినోత్సవం సందర్భంగా మండల పరి ధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-2024 పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థు లందరికీ గురువారం రోజున సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయవ లసిందిగా ప్రజాప్రతినిధులను పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యా యుల ను కోరుకుంటున్నట్లు తెలిపారు.

బామ్మర్ది గొంతుకోసిన బావ

పూడూరు, ఆగస్టు 14: అక్క బావ మధ్యల గొడవ జరగడంతో బామ్మర్ది వచ్చి బావను మందలించాడు. దీంతో కోపోద్వేగంతో బావ కత్తితో బామ్మర్ది గొంతు కోసిన ఘటన చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై మధు సూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మండల పరిధిలోని కడుమూరు గ్రామానికి చెందిన జొన్నాడ జంగయ్య ఆయన భార్య మధ్యన మంగళవారం రాత్రి గొడవ జరి గింది. జంగయ్య భార్యతో గొడవ పడ్డ అనంతరం. భార్య తల్లికి ఫోన్ చేసి ఫోన్ లో గొడవ పెట్టుకున్నాడు. దీంతో జంగ య్య బామ్మర్ది అదే రాత్రి షాబాద్ మం డలం నాన్దార్ పేట్ గ్రామం నుండి కడు మూరు గ్రామానికి వచ్చి బావ జంగయ్య తో గొడవ పడ్డాడు. దీంతో జంగయ్య కోపంతో రెచ్చిపోయి బామ్మర్ది మేడ పై కత్తితో కోశాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ ఎన్.కృష్ణారెడ్డి, తండ్రి: యాదిరెడ్డి, నివాసం: 6-68, తెల్లాపూర్, రామచంద్రాపురం మండలం, సంగారెడ్డి జిల్లా వారు అంతారం గ్రామం, చేవెళ్ల మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల, సర్వే నెం. 131/2లో ఎక. 0-23 గుంటలు, సర్వే నెం. 132/3/3లో ఎక. 0-25 గుంటలు, సర్వే నెం. 132/3/1లో ఎక. 0-12 గుంటలు, మొత్తం ఎక. 1.20 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమిని శ్రీ తెలుగు శివయ్య, తండ్రి: చంద్రయ్య, శ్రీ చాకలి సుధాకర్, తండ్రి: కిష్టయ్య మరియు శ్రీ గుండాల రాములు, తండ్రి: బీరయ్య, అందరి నివాసం: అంతారం గ్రామం, చేవెళ్ల మండలం, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్. వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు. ఎవరేని వ్యక్తి/వ్యక్తుల పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఏదేని హక్కు, టైటిల్, క్లెయిమ్ లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో, వారు ఈ ప్రకరణ తేదీ నుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు మద్దతునిచ్చే డాక్యుమెంట్లతోసహా సదరు క్లెయిమ్ వివరాలను దాఖలు చేయగలరు. లేనిచో, నా క్లయింట్ సదరు లావాదేవీని పూర్తి చేయుటకు ముందుకు సాగుతారు మరియు తదుపరి ఎలాంటి అభ్యంతరాలకు నా క్లయింట్ కట్టుబడి ఉండరు.

సం/- **బి.వెంకటేశం,** అడ్వకేట్
కార్యాలయం: 1-13, వెంకటయ్య చంద్రమ్మ నిలయం, మెయిన్‌రోడ్, చేవెళ్ల గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా-501 503, **ఫోన్: 9550911975.**

ఆదర్శ పాఠశాలలో అస్తవ్యస్తంగా పారిశుధ్యం

పాఠశాల ఆవరణలో పెరిగిన కలుపు మొక్కలు.

మర్పల్లి, ఆగస్టు 14 : ఆదర్శ పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా తయారైంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉం డాల్సిన పాఠశాల ఆవరణ కలుపు మొక్కలు పొదలు పెరిగి విష పురు గులు, దోమలకు నిలయంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రాంగణానికి నిత్యం విద్యార్థులతో కిటకిటలాడుతుంటది. పాఠశాల ఆవరణంలో కలుపు మొక్కలు పెరగడంతో దోమలు, విషసర్పాలు వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైదానంలో కలుపు మొక్కలు, గడ్డి పెరగడంతో విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు వీలు లేకుండా పోయింది. పాఠశాల ఆవరణలో శుభ్రత లేకుండా ఎక్కడ వేసిన పదార్థాలు అక్కడే అస్తవ్యస్తంగా ఉన్నాయని, తాగునీటి ట్యాంకు నల్లాలు పాడై నీళ్లు వృథాగా పోతున్నా కనీసం నల్లాలు బిగించక పోవడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని సంబంధిత అధికారులు పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డి, కలుపు మొక్కలను తొలగించాలని,, పాఠశాల ఆవరణను శుభ్రం చేయించాలని, తాగు నీటి ట్యాంకుకు నల్లాలు బిగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

రెండోరోజూ ఉపాధ్యాయుల నిరసన

ఆందోళన చేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

బంట్వారం, ఆగస్టు 14: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు రెండవ రోజు మధ్యాహ్న భోజన సమ యంలో బుధవా రం నిరసన చేపట్టారు. కొన్ని ఏండ్లుగా తమ సమ స్యలపై పోరాడుతున్నా పరిష్కారం కావడం లేదని టీఎస్ఎంఎస్‌టీ ఎఫ్ నాయకుడు కొండయ్య పేర్కొ న్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనకు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే తమ సర్వీస్ 11 యేండ్లు గడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యేండ్ల తరబడి బదిలీలు లేక అనేక అవస్థలు పడు తున్నామని వాపోయారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తమ ఆవేదనను అర్థం చేసు కొని వెంటనే మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బదిలీలు చేప ట్టాలని ఆయ న డిమాండ్ చేశారు. అదేవిధంగా సకాలంలో తమకు వేతనాలు ఇవ్వడం లేదని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు చెల్లిం చాల న్నారు. 010 పద్దు కింత తమకు జీతాలు చెల్లించాలని వారు కోరారు .దీంతో పాటు 317 జీవో అమలు చేసి తమకు సరైన న్యాయం చేయాలని వారు కోరారు. తమ డిమాండ్లను సాధించుకునేంత వరకు తమ నిరసనను కొనసా గిస్తామని చెప్పారు. ఈనెల 21న హైదరా బాదులో నిర్వహించే నిరసన కార్య క్రమానికి వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాలని అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్ కులకర్ణి ,గోపాలకృష్ణ, సంతోశ్, దీపక్, అన్నపూర్ణ, స్వప్న, కల్పన, పుష్ప సతీశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142. NT- 326218

FARM PLOTS SALE

★యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో, స్పాట్ రిజి।। 7780483434. NT-332574

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
78
రంగారెడ్డి జిల్లా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
Dr. Srinivas, MS Ortho
Dr. Bhaskar, MD Aneasthesia Critical Care
BALAJI HOSPITALS
Manchal Road, Ibrahimpatnam, R.R. Dist

78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
NALANDA
GRAMMAR HIGH SCHOOL
CBSE Syllabus upto 8th Class
NURSERY TO X CLASS (E/M)
Bongloor 'X' Road, Ibrahimpatnam
Ph: 9440032730, 9966749852

78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
S.V's TRR HIGH SCHOOL
(Recg by Govt. of T.S) Nursery to Xth Class (E/M)
Bhagyanagar Colony, Manchal Road, Ibrahimpatnam, R.R.Dist.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
వికారాబాద్ జిల్లా ప్రజలకు, మిత్రులకు, మా విలువైన కస్టమర్లకు
స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మా వద్ద స్పెషల్ స్వీట్ ఐటమ్స్ లభించును.
స్వీట్ జీవితమే బాం
స్వీ బాలాజీ తారాచంద్ మిఠాయివాలా
టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ రోడ్, వికారాబాద్.
సెల్: 9440401866, 8500001056